సమగ్ర కుటుంబ సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

హాలియా : కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నీలగిరి/హాలియా, నవంబర్ 4 : సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేను ఎన్యూమరేటర్లు జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం నల్లగొండ, హాలియా మున్సిపాలిటీల్లో సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇది జనగణన, కుల గణన కాదని, కేవలం సమాచార సేకరణ మాత్రమేనని అన్నారు. ఎన్యూమరేటర్లు మున్సిపాలిటీ, గ్రామస్థాయిలో తమకు కేటాయించిన బ్లాక్‌స్థాయి వరకు పూర్తిస్థాయిలో సమాచార సేకరణ, నమోదును చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ నెల 6 నుంచి ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలని ఇందుకు జిల్లా అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ యారాల అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు సయ్యద్ ముసాబ్ అహ్మద్ , రామదుర్గారెడ్డి, డీఈఓ భిక్షపతి పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. ప్రజావాణిలో 45 దరఖాస్తులు రాగా సంబంధిత శాఖలకు పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలతో విద్యార్థుల జీవితాల్లో మార్పులు

నల్లగొండ : షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించటం ద్వారా వారి జీవితాల్లో మార్పులు తీసుకొని రావచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలపై జారీ చేసిన విధి, విధానాలపై సోమవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపాల్స్, శాఖాధిపతులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో ఎస్సీ డీడీ కోటేశ్వర్‌రావు, ఎంజీయూ నుంచి రమణారావు, ఎల్డీఎమ్ శ్రామిక్, డీఐఓ దస్రూనాయక్, శ్రవణ్ కుమార్, వినయ్ కృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన మాజీ సర్పంచుల అరెస్ట్ సరికాదు

- పలువురు మాజీ సర్పంచుల ఆగ్రహం
- హైదరాబాద్‌కు తరలకుండా మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

పెద్దవూర : పోలీసుల అదుపులో ఉన్న మాజీ సర్పంచులు

తిప్పర్తి పోలీస్‌స్టేషన్‌లో ఉన్న మాజీ సర్పంచులు

హాలియా, నవంబర్ 4 : తాము గ్రామ పంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరితే అక్రమంగా నిర్బంధించడం సరికాదని, రాష్ట్రంలో నిర్బంధ పాలన కొనసాగుతున్నదని మాజీ సర్పంచులు పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ మాజీ సర్పంచులు సోమవారం తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లేందుకు సమాయత్తమవుతున్న వారిని పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సాయంత్రం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజాస్వామ్యయుతంగా నిరసన వ్యక్తం చేసేందుకు వెళ్తుంటే పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదన్నారు. పదవీకాలం పూర్తయి ఏడు నెలలు గడుస్తున్నా ఇంత వరకు బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అప్పుల బాధలు తట్టుకోలేక పలువురు మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేవారు. అరెస్టైన వారిలో యడవల్లి నాగరాజు, కుందారపు సైదులు ఉన్నారు.

- నీలగిరి : నల్లగొండ మండలానికి చెందిన మాజీ సర్పంచులు మామిండ్ల సైదులు, పసన శ్రీనాథ్, ఎలుక శ్రీనివాస్‌రెడ్డి, పందిరి జాన్‌రెడ్డిని రూరల్ ఎస్ఐ సైదాబాబు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.
- నల్లగొండ సిటీ : కనగల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు అయితగోని యాదయ్య, కడారి కృష్ణయ్య, కారింగ్ పార్వతమ్మా జానయ్య, వంగలా కళావతీ భాస్కర్ రెడ్డి, బండమీది రాము, కన్నెబోయిన సతీశ్, చెన్నగోని అంజమ్మా రామచంద్రు, పుల్కారం యాదమ్మామారయ్య, కరణశ్రీ ఉన్నారు.
- తిప్పర్తి : మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు బత్తిని పురుశోత్తం, నాగయ్య, రాజుతో పాటు పలువురిని పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.
- నకిరేకల్ : మండలంలోని మంగళపల్లి, గోరెంకలపల్లి, మండలాపురం గ్రామాల మాజీ సర్పంచులు ప్రగడపు నవీన్‌రావు, చెట్టిపల్లి జానయ్య, శంభయ్యను నకిరేకల్ సీఐ రాజశేఖర్ ముందస్తుగా అరెస్టు చేశారు. సాయంత్రం విడుదల చేశారు.
- కట్టంగూర్ : మండలానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచులు బోడ యాదగిరి, వనం దుర్గయ్యను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.
- నార్కట్‌పల్లి : మండల మాజీ సర్పంచులు యానాల అశోక్‌రెడ్డి, కొత్త నర్సింహ, కర్నాటి ఉపేందర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.
- శాలిగౌరారం : మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు జెర్రిపోతుల మంజులాచంద్రమౌళిగౌడ్, వేముల లింగయ్య, బోడ నర్సయ్య, చెలకాని రజితాకొమురయ్య ఉన్నారు.

నార్కట్‌పల్లి : మాజీ సర్పంచులను అరెస్ట్ చేసిన పోలీసులు

దామరచర్ల పోలీస్‌స్టేషన్‌లో ఉన్న మాజీ సర్పంచులు

- కేతేపల్లి : మండలంలోని కొత్తపేట, గుడివాడ, కొండకిందిగూడెం గ్రామాల మాజీ సర్పంచులు బచ్చు జానకిరాములు, కట్ట శ్రవణ్‌కుమార్, గోలి మంజులావేణుమాధవరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
- నిడమనూరు : మండలంలోని ముకుందాపురం, ముప్పారం మాజీ సర్పంచులు కేశ శంకర్, అల్లం శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.
- పెద్దవూర : మండలానికి చెందిన మాజీ సర్పంచులు సంజీవరెడ్డి, రావుల శ్రీను, తుమ్మపు శ్రీను, రమావత్ చీనానాయక్, వెంకటేశ్వర్లునాయక్, నరేశ్‌నాయక్, మల్లారెడ్డి, రామాంజి, శంక్‌నాయక్, రమణారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.
- త్రిపురారం : బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ హన్మంతునాయక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.
- మర్రిగూడ : మాజీ సర్పంచులు నల్ల యాదయ్య, కుంభం నర్సమ్మా మాధవరెడ్డిని పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.
- మిర్యాలగూడ రూరల్ : మండలానికి చెందిన మాజీ సర్పంచులు బోగవెల్లి వెంకటరమణా చౌదరి, శంకనాయక్, చౌగాని భిక్షం గౌడ్, ఎలకాని సుజాతారమణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎం.సైదులు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ అమరావతి సైదులును పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.
- దామరచర్ల : మాజీ సర్పంచులు లావూరి శ్రీనువాస్, రవీందర్‌నాయక్‌ను సచిన్, లింగారెడ్డి, బాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లును పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

లేబర్‌కార్డు కలిగి ఉన్న వారికి ఉచిత నైపుణ్య శిక్షణ

నల్లగొండ రూరల్ : నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్, కార్మిక శాఖ సహకారంతో 18 నుంచి 45 ఏండ్లలోపు వయసు కలిగిన లేబర్ కార్డు కలిగిన వారికి 15 రోజుల శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కార్మిక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ తెలిపారు. ఎలక్ట్రీషియన్, తాపీ మేస్త్రీ పేయింటింగ్, టైలరింగ్ రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ సమయంలో ఉపకార వేతనం రూ.4500, మధ్యాహ్నం భోజనం, స్టేషనరీ, టీ షర్ట్, హెల్మెట్, బ్యాగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు ప్రకాశం బజారులోని కూరగాయల మార్కెట్ పైన ఈబ్లాక్‌లో ఉన్న కార్యాలయంలో గానీ, సెల్ 7893332674, 9059464647, 9441795590నంబర్లను గానీ సంప్రదించాలని సూచించారు.

అనుమానాస్పదంగా రైతు మృతి

కొండమల్లేపల్లి, నవంబర్ 4 : మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన పంగ శ్రీను (36) సోమవారం అనుమానాస్పదంగా మృతి చెందాడు. శ్రీను ఉదయం 6 గంటలకు తన పొలం వద్దకు వెళ్లాడు. అతడి భార్య కవిత తమ పొలంలో పత్తి తీయడానికి కూలీలను వెంటబెట్టుకొని ఉదయం 9 గంటలకు పొలం వద్దకు వెళ్లింది. అప్పటికే పొలంలో పడి ఉన్న శ్రీనును గమనించి తోటి రైతుల సాయంతో 108 వాహనంలో దేవరకొండ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే శ్రీను మృతి చెందినట్లు నిర్ధారించారు. శ్రీను మృతిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడి తల్లి సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

విద్యార్థులు సమాజాభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

- భారత ఆహార సంస్థ ఏజీఎం రాఘవేంద్రసింగ్

మాట్లాడుతున్న ఏజీఎం రాఘవేంద్రసింగ్

రామగిరి, నవంబర్ 4: విద్యార్థులు నిజాయితీగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని భారత ఆహార సంస్థ జిల్లా ఏజీఎం రాఘవేంద్ర సింగ్ అన్నారు. నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం సంస్థ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడమే లక్ష్యంగా భారత ఆహార సంస్థ వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు, సంస్థ అధికారులు కేఎన్‌కే ప్రసాద్, రఘుపతి, శంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

సీసీఐ కేంద్రంలోని పత్తిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, నవంబర్ 4 : రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండలంలోని అయిటిపాముల శ్రీనాథ్ కాంటన్ మిల్లులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తేమ శాతం ద్వారా పత్తికి గిట్టుబాటు ధర నిర్ణయించి అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనాథ్, మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, నాయకులు పెద్ది సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, బెజవాడ సైదులు, పెద్ది యాదగిరి, గద్దపాటి దానయ్య. మిట్టపల్లి శివ, చెరుకు సైదులు పాల్గొన్నారు.

నీళ్లు విడుదల చేయాలని వినతి

చిట్యాల : పిలాయిపల్లి కాల్వ ద్వారా మండలంలోని ఎలికట్టె చెరువుకు మరో 15 రోజులపాటు విడుదల చేయాలని కోరుతూ ఎలికట్టె గ్రామ రైతులు, మత్స్యకారులు సోమవారం నకిరేకల్‌లో ఎమ్మెల్యేను వేముల వీరేశాన్ని కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, వెంకన్న, శ్రీను, శేఖర్, అంజయ్య, మత్స్యగిరి, శ్రీకాంత్, క్రాంతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

అమ్మెరమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రవీంద్రకుమార్

చందంపేట(నేరేడుగొమ్ము), నవంబర్ 4 : నేరేడుగొమ్ము మండలం వైజాక్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ దూడ బావోజీ తల్లి అమ్మెరమ్మ ఇటీవల మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సోమవారం వారి ఇంటికి వెళ్లి అమ్మెరమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, మాజీ చైర్మన్ బాలయ్య, బీఆర్ఎస్ నాయకులు నాయిని సుధీర్‌రెడ్డి, లోకసాని తిరుపతయ్య, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్, పల్స వెంకటయ్య, ఆరెకంటి రాములు, పూల్‌సింగ్‌నాయక్, వడ్త్య బాలు, రవీందర్‌నాయక్, రవీందర్‌రెడ్డి, బషీర్, వెంకటయ్య, తులసీరాం ఉన్నారు.

షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలి

- డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు, నవంబర్4 : సీసీఐ కేంద్రాల్లో ఎలాంటి షరతులు లేకుండా రైతులను ఇబ్బంది పెట్టకుండా పత్తిని కొనుగోలు చేయాలని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా కొనుగోలు చేయాలని సూచించారు. సీసీఐ అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారని జిల్లా అదనపు కలెక్టర్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన వెంట తాసీల్దార్ నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

TC పోయినది

నా పేరు కారింగు నరేష్ S/o.యాదయ్య, గ్రామం:బుడమర్లపల్లి, మండలం: కనగల్లు, నల్లగొండ జిల్లా. నేను మా గ్రామం బుడమర్లపల్లి నుండి కనగల్లుకు వెలుతుండగా నా యొక్క బ్యాగు జారి మిస్సయిపోయింది. ఆ బ్యాగులో నా యొక్క PG TC పోయింది. ఎవరికైన దొరికి ఉంటే నాకు ఇవ్వగలరు. సెల్ నెం.9951954856.

NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

మాడ్గులపల్లి, నవంబర్ 4: మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన కుంచెం సైదులు(45) సోమవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. సైదులు గ్రామ శివారులోని తన పొలంలో నేలవాలిన వరి చేనును లేపుతుండగా అతడి కుడి చెయ్యి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగకు తగలడంతో విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయాడు. గమనించిన భార్య సైదులును ఆస్పత్రికి తరలిస్తుం డగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు చేయాలి

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సత్యం

మునుగోడు, నవంబర్4 : సీసీఐ కేంద్రాల్లో వెంటనే పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీసీఐ అధికారులు తేమ పేరుతో పత్తి కొనుగోలు చేయక రైతులను ఇబ్బందులు పెట్టడం సరి కాదన్నారు. సీపీఐ శత వార్షికోత్సవాల సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు బొల్గూరి నర్సింహ, తీర్పారీ వెంకటేశ్వర్లు, సురిగి చలపతి, మండల కార్యదర్శి చాపల శ్రీను, గోస్కొండ లింగయ్య, బండమీది యాదయ్య, పాండు, వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు సరికాదు

- ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి

దామరచర్ల, నవంబర్ 4 : మిర్యాలగూడ బీసీ గర్జనలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి స్పందించారు. సోమవారం నల్లగొండ జిల్లా దామచరచర్ల మండలంలోని కల్లేపల్లి బంగారుమైసమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఆయన విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్ మీద ఎమ్మెల్సీగా గెలిచి కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. ఎవరో ఒకరు ఓటు వేస్తే విజయం రాలేదని, తామందరం కలిసికట్టుగా కృషి చేస్తేనే సాధ్యమైందని చెప్పుకొచ్చారు. పీసీసీ అధ్యక్షుడు కూడా బీసీనేనని, తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను పీసీసీ చూసుకుంటుందని తెలిపారు. పార్టీలో ఉంటూ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పరిణామం కాదని, ఇలాంటి వ్యాఖ్యలు కిందిస్థాయి కార్యకర్తల్లో పొరపొచ్చాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో మంచి వాతావరణం ఉందని, ప్రజాసేవకు, పార్టీ అభివృద్ధికి పాటు పడాలి గానీ, ఇలాంటి కామెంట్లు చేయడం సరికాదని అభిప్రాయ పడ్డారు.

మొబైల్ మెడికల్ యూనిట్ ప్రారంభం

వాహనాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

పెద్దవూర, నవంబర్ 4: పీఎం జన్మాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో మొబైల్ మెడికల్ యూనిట్‌ను డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాలు తండాలకు వెళ్లి గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పీహెచ్‌సీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతావాణి, మెడికల్ ఆఫీసర్ నాగేశ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి : తాసీల్దార్

మర్రిగూడ, నవంబర్ 4 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని తాసీల్దార్ బక్క శ్రీనివాసులు సిబ్బందికి సూచించారు. సోమవారం మండలంలోని యరగండ్లపల్లి, మర్రిగూడలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. రైతులకు నీడ, తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. టోకెన్ నంబర్ ఆధారంగా కొనుగోళ్లు జరుపాలన్నారు. ఆయన వెంట ఏఈఓ విజయ్‌కుమార్, సీసీ శ్రీశైలం ఉన్నారు.

శివాలయాల్లో కార్తీక మాస పూజలు

చెర్వుగట్టులో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

రామగిరి/నార్కట్‌పల్లి, నవంబర్ 4: కార్తీక మాసం తొలి సోమవారం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెర్వుగట్టు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వ స్వామి ఆల యం, వాడపల్లిలోని మీనాక్షి అగస్తేశ్వర ఆలయం, పానగల్‌లోని ఛాయా సోమేశ్వర, పచ్చల సోమేశ్వరాలయంలో పరమేశ్వరుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు చేశారు. పానగల్ ఛాయా సోమేశ్వరాలయంలో భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. చెర్వుగట్టులో జిల్లా అడిషనల్ ఎస్పీ రాములునాయక్ స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

యాచారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఓ సరిత

హాలియా, నవంబర్ 4: అనుముల మండలం యాచారం గ్రామంలో రైతు స్వయం కృషి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి సరిత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చెదురుబెల్లి రాములు, ఎఫ్‌పీఓ డైరెక్టర్లు కాసాని జానయ్య, ఎండీ రహీం, సీఈఓ ఎం.నర్సింహ, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

కస్తూర్బా ప్రత్యేకాధికారికి సన్మానం

ప్రత్యేకాధికారిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దఅడిశర్లపల్లి, నవంబర్ 4 : బదిలీపై వెళ్తున్న మండల కేంద్రంలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాల ప్రత్యేకాధికారి సరళను సోమవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓలు వెంకటయ్య, శ్రీనయ్య, పీఆర్‌టీయూ మండలాధ్యక్షులు కె.మూనా, ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, పరమేశ్ యాదవ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి : డీఈఓ భిక్షపతి

పెద్దవూర, నవంబర్ 4: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ప్రార్థనకు పది నిమిషాలు ముందుగానే పాఠశాలకు చేరుకోవాలని డీఈఓ భిక్షపతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్, కేజీబీవీ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాన్ని అధ్యయనం చేసి విద్యార్థులకు విశ్లేషణాత్మకంగా బోధించాలని సూచించారు. ఆయన వెంట ఎంఈఓ రాములు, సీఆర్‌పీ వెంకటయ్య, రమ్య ఉన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి : సీపీఎం

దామరచర్ల, నవంబర్ 4: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామస్థాయిలో ఉద్యమాలకు సిద్ధం కావాలనీ సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పార్టీ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. మండల కార్యదర్శిగా వినోద్‌నాయక్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు డబ్బికార్ మల్లేశ్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, ఎర్రానాయక్, దయానంద్, ఖాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ చెల్లించాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ సలీం

నీలగిరి, నవంబర్ 4 : నల్లగొండ మున్సిపాలిటీలో పని చేస్తున్న డ్వాక్రా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రావాల్సిన ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ సలీం డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 2021 జూన్‌లో 11వ పీఆర్సీలో పెరిగిన వేతనాన్ని 2022 జూన్‌లో అమలు చేశారని, 12 నెలల ఏరియర్స్ విడుతల వారీగా ఇస్తామని చెప్పి కేవలం రెండు విడుతలు మాత్రమే ఇచ్చి నిలిపివేశారని పేర్కొన్నారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మద్దతు తెలిపారు.

లంబాడీ బాషను ప్రభుత్వం గుర్తించాలి

మర్రిగూడ, నవంబర్ 4 : ఈ నెల 9 నుంచి జరిగే సమగ్ర కుటుంబ సర్వేలో బంజారా కుటుంబాలు లంబాడీ బాషను మాతృభాషగా నమోదు చేయించుకోవాలని ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉదావత్ లచ్చీరాం కోరారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన ట్రైబల్ టీచర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం లంబాడీల భాషను గుర్తించాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సబావత్ వెంకట్‌కుమార్ నాయక్, జిల్లా అధ్యక్షుడు కేతావత్ శ్రీరామ్, మండలాధ్యక్షుడు రమావత్ విఠల్, రమేశ్ బాబు, సక్కుబాయి, తిరుపతయ్య, ప్రియాంక, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి : డీఆర్‌డీఏ

మాడ్గులపల్లి, నవంబర్ 4: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై.శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిరుమర్తి, పాములపాడు, ఆగామోత్కూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఎంపీడీఓ తిరుమలస్వామి, ఏపీఓ శ్రీనివాస్, డీపీఎం మోహన్‌రెడ్డి, ఏపీఎం చంద్రశేఖర్, సీసీలు నాగయ్య, సైదులు, సంఘబంధం అధ్యక్షురాలు మణెమ్మ, ఎల్లమ్మ, సంధ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ఓటు నమోదు చేసుకోవాలి : ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి

తిప్పర్తి/కట్టంగూర్, నవంబర్ 4: నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గం పరిధిలో ఉపాధ్యాయులందరూ ఓటు నమోదు చేసుకోవాలని ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి కోరారు. సోమవారం తిప్పర్తి మండలంలోని కేజీబీవీ, మోడల్‌స్కూల్, ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల, కట్టంగూర్ హైస్కూల్, కేజీబీవీ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదున్నర సంవత్సరాల కాలంలో ఉపాధ్యాయుల, అధ్యాపకుల గౌరవాన్ని పెంచేలా పని చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నల్పరాజు వెంకన్న, జిల్లా ఆడిట్ కమిటీ చైర్మన్ మిట్టపల్లి మురళయ్య, నాయకులు పి.సురేందర్‌రెడ్డి, సిహెచ్. వరలక్ష్మి, వీరాచారి, ఖైరొద్దీన్, ఆదిమల్ల శ్రీనివాస్, దేశపాక కృష్ణ, పుట్ట రాములు, హెచ్ఎంలు అంబటి అంజయ్య, వెంకటరమణ, నీలాంబరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

చందంపేట(దేవరకొండ), నవంబర్ 4 : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని దేవరకొండ డిపో నుంచి పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులను నడుపనున్నట్లు డిపో మేనేజర్ రమేశ్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10, 17, 24 తేదీల్లో రాత్రి 8 గంటలకు ప్రత్యేక బస్సు బయల్దేరుతుందని పేర్కొన్నారు. ఈ నెల 15న కార్తీక శుక్రవారం పురస్కరించుకొని ఈ నెల 13,14 తేదీల్లో కూడా ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. అమరావతి, పాలకొల్లు, సామర్లకోట, భీమవరం, ద్రాక్షారామం వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు.

సీపీఎం పట్టణ కార్యదర్శిగా సుధాకర్‌రెడ్డి

చిట్యాల, నవంబర్ 4 : సీపీఎం పట్టణ కార్యదర్శిగా బొబ్బలి సుధాకర్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సహాయ కార్యదర్శిగా అయితరాజు యాదయ్యతో పాటు 11 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వివరించారు. గ్రామాల పార్టీశాఖ కార్యదర్శులను ఎన్నుకున్నట్లు రూరల్ కార్యదర్శి శ్రీను తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకులం విద్యార్థినులు

మిర్యాలగూడ, నవంబర్ 4: మండలంలోని ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు పీడీ సునీత తెలిపారు. సోమవారం విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 4న నల్లగొండలో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో అండర్-17 విభాగంలో గాయత్రి, దీపిక, హరిణి, అండర్-19 విభాగంలో అనూష, అనసూయ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 6,7 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థినులు పాల్గొంటారని తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : ఆర్డీఓ

నల్లగొండ సిటీ, నవంబర్ 4: కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆర్డీఓ అశోక్‌రెడ్డి ఆదేశించారు. కనగల్ మండలం జీ. ఎడవల్లి, పొనుగోడు గ్రామాల్లోని ఐకేపీ కేంద్రాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికే ఉచిత చేపపిల్లలు

నల్లగొండ రూరల్, నవంబర్ 4: మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నదని జిల్లా మత్స్యశాఖ అధికారి చరిత అన్నారు. సోమవారం నల్లగొండ మండలం నర్సింగ్‌భట్ల చెరువులో ఉచిత చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ మహబూబ్, పంచాయతీ కార్యదర్శి రెహానా బేగం, మత్స్యసొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మునుగోడు, నవంబర్ 4 : మండలంలోని కొంపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ శ్రీదేవి సోమవారం ప్రారంభించారు. అనంతరం పత్తి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా పత్తి కొనుగోలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తాసీల్దార్ నరేందర్, ఆర్ఐ నాగరాజు, సీసీఐ అధికారులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండలంలోని బాబ్లతండా సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట డీటీసీఎస్ హన్మంత్ శ్రీనివాస్‌గౌడ్, ఏఓ జానకిరాములు, సీఏఓ పల్లా తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శ రైతులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

శాలిగౌరారం, నవంబర్ 4 : ఆదర్శ రైతులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సంఘం డివిజన్ అధ్యక్షుడు దొంతూరి శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండారు యాదగిరి, ఉపాధ్యక్షుడిగా సిర్పంగి పరమేశ్, కార్యదర్శులుగా అల్లి సైదులు, ఇంద్రకంటి ఏసుదాసు, కార్యవర్గ సభ్యులుగా రావుల వెంకన్న, వేముల వెంకన్న ఎన్నికయ్యారు.

దేవాలయ భూమిని కాపాడాలని వినతి

చిట్యాల : పెద్దకాపర్తిలో తిరుమలనాథస్వామి దేవాయల భూమితో పాటు, ప్రభుత్వ భూమికి సరిహద్దులు నిర్ణయించి కాపాడాలని గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చిన్నస్వామి, నర్సింహ్మ, గణేశ్, యాదగిరి, దామోదర్ ఉన్నారు.